## :: ధనుర్మాసోత్సవమ్ :: శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ::

:: రచన : శ్రీమతి తెలికిచర్ల కందిళ్లై సీతమ్మ గారు – 19.12.2021 ::

:: గానం : డా॥ ఆముక్తమాల్యద సుషమ, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారిణి, తి.తి.దే. ::

**01.** పల్లవి : అతి గాంభీర్య స్వభావ ఆదరించు వానదేవ ।
అతుల శక్తి సంపత్తును ఇంతయైన దాచకయ్య ॥
॥ అతి గాంభీర్య ॥

**02.** చరణం : జలధి క్రుంగి జలముద్రావి జయమగు గర్జనలు చేసి ।
జలజనేత్రు మేనికాంతి వలె నాకసమున బరగుమ ॥
॥ అతి గాంభీర్య ॥

**03.** చరణం : సుందర బాహువులు గల అరవింద నాభుని కర ।
మందు వెలుగు చక్రము వలె అందందు ప్రకాశించుమ ॥
॥ అతి గాంభీర్య ॥

**04.** చరణం : అరుల గుండెలవియ జేయు హరిశంఖ నినాదము వలె ।
మరువక గర్జనల తోడ శరధారగ వర్షింపుమ ॥
॥ అతి గాంభీర్య ॥

**05.** చరణం : లోకుల చీకాకు దీర స్నానము చేయ నిరవును ।
వీకతో కల్పింపుమయ్య నీ కివే జోహారులయ్య ॥
॥ అతి గాంభీర్య ॥

- - -